రైతు బజార్‌ల్లో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌ల్లో కూరగాయల ధరల వివరాలు.టమాటా రూ.13, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాలీ ఫ్లవర్‌ 18, క్యాబేజీ 9, క్యారెట్‌ 19, దొండ 23, ఆలుగడ్డ 25, ఉల్లిగడ్డ 19, గోకరకాయ 35, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ 18, అరటికాయ 10, చిక్కుడుకాయ 55, చామగడ్డ 35, మునగ 23, కందగడ్డ 85, బీట్‌రూట్‌ 17, కీర 25, బీన్స్‌ 60, క్యాప్సికం 40. ఈరోజు ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమల్లో ఉంటాయి.

నేటి నుంచి అక్రమ నల్లా కనెక్షన్లపై స్పెషల్‌ డ్రైవ్‌

చాదర్‌ఘాట్‌: జలమండలి ఎండీ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి వారం రోజుల పాటు అక్రమ నల్లా కనెక్షన్లపై స్పెషల్‌ డ్రైవ్‌ నిర్వహించనున్నట్లు మలక్‌పేట డివిజన్‌–1 డిప్యూటీ జనరల్‌ మేనేజర్‌ హస్మత్‌ అలీ తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. అక్రమ నల్లా కనెక్షన్లు ఉంటే వెంటనే రెగ్యులరైజ్‌ చేసుకోవాలని లేకుంటే స్పెషల్‌ డ్రైవ్‌లో దొరికితే భారీ జరిమానాతో పాటు క్రిమినల్‌ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ డివిజన్‌లో ఏఈతో పాటు లైన్‌మెన్లు తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



మన్సూరాబాద్‌: తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపురం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అనాథలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర వర్కింగ్‌ ప్రసిడెంట్‌ కోనేటి నర్సింహ, ఎల్‌బీనగర్‌ కమిటీ అధ్యక్షుడు ఉండ్రాతి రవికుమార్‌ హాజరయ్యారు. అనంతరం నాగోలు డివిజన్‌ పరిధి ఎరుకల నాంచారమ్మ బస్తీ నుంచి ఎల్‌బీనగర్‌ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కండెల వెంకటేశ్వర్లు, నరేశ్‌, నిమ్మల భరత్‌, కావలి నర్సింహ, జగన్నాథం గంగయ్య, స్వామి, ఉండ్రాతి ఎల్లయ్య, నాగయ్య,నాగలక్ష్మి, ధనమ్మ, సంధ్య, లక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించాలి


పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్‌

మన్సూరాబాద్‌: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండ విధులు నిర్వహించి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడారని కొనియాడారు. హయత్‌నగర్‌, ఎల్‌బీనగర్‌ ఫైర్‌స్టేషన్ల ఆఫీసర్స్‌ యాదగిరి, శ్రీధర్‌ మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రారంభమైన వారోత్సవాలు ఈనెల 20న ముగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి


అన్నం వడ్డిస్తున్న ఎంపీ కృష్ణయ్య, మహేశ్‌కుమార్‌

మలక్‌పేట: మహనీయుల బాటలో యువత నడవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్‌. కృష్ణయ్య అన్నారు. తెలంగాణ సోషలిస్ట్‌ స్టూడెంట్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్‌ ఆధ్వర్యంలో మూసారంబాగ్‌లో సోమవారం నిర్వహించిన మహనీయులు జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావుబా పూలే, సావిత్రీబాయి పూలే, బాబూ జగ్జీవన్‌ రామ్‌, అంబేడ్కర్‌, కాన్షీరామ్‌ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారు దేశానికి అందించిన సేవలు కొనియాడారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. మూసారంబాగ్‌ చౌరస్తా నుంచి దిల్‌సుఖ్‌నగర్‌ మీదుగా అంబేడ్కర్‌ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మహేశ్‌కుమార్‌, ఈర్ల ప్రసాద్‌, గ్యార సతీశ్‌, నిమ్మల సతీశ్‌, ఉదయ్‌, భాను, దివ్యరాణి, నాయకులు గుజ్జ కృష్ణ, బీఎస్‌పీ రమేశ్‌, ఎమ్మార్పీఎస్‌ ప్రభాకర్‌, నీల వెంకటేశ్‌ పాల్గొన్నారు.


ఎల్‌బీనగర్‌లో ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా..


ఎల్‌బీనగర్‌లో రంగారెడ్డి అర్బన్‌ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు ..


గవర్నమెంట్‌ ప్రెస్‌ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో..


మాదన్నపేట్‌లో నివాళులర్పించిన బీజేపీ నాయకులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

ఘనంగా డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ జయంతి వేడుకలు

- పలుచోట్ల ర్యాలీలు, అన్నదానాలు, ప్రతిజ్ఞలు
- హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

భారతరత్న డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, దళిత, ప్రజా, విద్యార్థి సంఘాలు, పలు పార్టీల నాయకులు, అధికారులు అంబేడ్కర్‌ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పలుచోట్ల ర్యాలీలు తీసి ప్రతిజ్ఞ చేసి అన్నదానాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..
అంబేడ్కర్‌ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నారన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని, అప్పుడే ఆయనకు మనం ఇచ్చిన ఘన నివాళి అవుతుందని పేర్కొన్నారు.

–ఎల్బీనగర్‌, మలక్‌పేట జోన్ల బృందం


ఎల్‌బీనగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


ఎల్‌బీనగర్‌లో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ..


ఎల్‌బీనగర్‌లో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌ మధుయాష్కీ, మల్‌రెడ్డి రాంరెడ్డి


ఎన్టీఆర్‌నగర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కార్పొరేటర్‌, నాయకులు


ఐఎస్‌సదన్‌లో సామ సుందర్‌రెడ్డి ..


ఓల్డ్‌మలక్‌పేటలో బాబు శ్రీనివాస్‌ తదితరులు..


హస్తినాపురంలో కార్పొరేటర్‌ సుజాతానాయక్‌..


లింగోజిగూడలో కార్పొరేటర్‌ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి..


కొత్తపేటలో కార్పొరేటర్‌ పవన్‌కుమార్‌..


రాజీవ్‌ గాంధీనగర్‌లో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా..


నాగోలులో కార్పొరేటర్‌ చింతల అరుణ ..


పూలమాల వేస్తున్న కార్పొరేటర్‌ భాగ్యలక్ష్మి, బీజేపీ నేతలు


ఎన్టీఆర్‌నగర్‌లో కాంగ్రెస్‌ నాయకులు..


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు..


సైదాబాద్‌లో సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి...


ఎల్‌బీనగర్‌లో కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, మధుసూధన్‌రెడ్డి..


ఎల్‌బీనగర్‌లో టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి..


నాగోలులో వినోద్‌కుమార్‌, యూత్‌ సభ్యులు..గ్రామ పెద్దలు..

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత అందరిది


పాదయాత్ర చేస్తున్న మధుయాష్కి, మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్లు

లింగోజిగూడ: రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌, మాజీ ఎంపీ మధుయాష్కి అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఎల్‌బీనగర్‌ మసీదుగల్లీలో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్‌ చైర్మన్‌ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్‌ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డితో కలిసి 'జైబాపు..జైభీమ్‌..జై సంవిధాన్‌' పాదయాత్రను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంబేడ్కర్‌ రచించిన రాజ్యాంగంతోనే అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు కల్పించారని, ప్రజాస్వామ్య విలువలను కాలరాయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సెట్విన్‌ చైర్మన్‌ గిరిధర్‌రెడ్డి, సేవాదల్‌ చైర్మన్‌ మిద్దెల జితేందర్‌, కార్పొరేటర్‌ సుజాత నాయక్‌, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌, శశిధర్‌రెడ్డి, పన్యాల జైపాల్‌రెడ్డి, మల్లారపు శాలిని, కళ్లెం సుజాతారెడ్డి, లింగాల కిశోర్‌గౌడ్‌, శ్రీపాల్‌రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వినయ్‌ పటేల్‌, చెరకు భవానీ, షేక్‌ షాకీర్‌, రమేశ్‌నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించాలి


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్‌

నాగోలు: దేశంలో మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలుడికి భాస్కర్‌ అన్నారు. సెంటర్‌ ఆఫ్‌ ఇండియన్‌ ట్రేడ్‌ యూనియన్స్‌ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా కార్యకర్తలకు సోమవారం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘటిత ఉద్యమాల ద్వారానే కుల నిర్మూలన సాధ్యమవుతుందని అంబేడ్కర్‌, కమ్యూనిజం కూడా ఇదే చెప్పిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేలా బీజేపీ పాలకులు వ్యవహరిస్తున్నారని దానిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్‌గా జి కవిత వ్యవహరించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్‌, జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జగదీశ్‌, రుద్ర కుమార్‌, ఎం వీరయ్య, ఎస్‌ రామ్మోహన్‌, దేవేందర్‌, వైస్‌ స్వప్న, ఆలేటి ఎల్లయ్య, ఎం తిరుమలేష్‌ తదితరులు పాల్గొన్నారు.

'వక్ఫ్‌ బిల్లును వెనక్కి తీసుకోవాలి'



నాగోలు: వక్ఫ్‌ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌ మైనార్టీ విభాగం నాయకులు ఎస్‌.కే మహమ్మద్‌ డిమాండ్‌ చేశారు. ఎల్‌బీనగర్‌లో మైనార్టీ నాయకులు సోమవారం వక్ఫ్‌ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫయాజ్‌, కరీం, రఫీక్‌, రషీద్‌, అహ్మద్‌, నాసిర్‌, అప్సర్‌, ఇస్మాయిల్‌, జహీర్‌ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లవెంటే చెత్త..!



వనస్థలిపురం: స్థానిక గురుద్వార్‌ వెనుక రోడ్డులో చెత్త పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. అయినా చెత్తను తొలగించడంలో శానిటేషన్‌ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తరలించాలని వారు కోరుతున్నారు.

మహిళా సంఘాలకే స్కూల్‌ యూనిఫాంలు!

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల డ్రెస్సులు కుట్టే ఛాన్స్‌ ● సర్కిల్‌–6లో 880 సమాఖ్య గ్రూపులకు లబ్ధి

చాదర్‌ఘాట్‌: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల యూనిఫాంలు కుట్టే కాంట్రాక్ట్‌ మహిళా సమాఖ్య గ్రూపులకే దక్కింది. సర్కిల్‌–6 పరిధిలోని మహిళా సమాఖ్య ప్రతినిధులకు డీపీఓ యుగంధర్‌రెడ్డి మలక్‌పేటలోని తన కార్యాలయంలో ఇప్పటికే అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశం వల్ల 880 మహిళా సమాఖ్య గ్రూపులు లబ్ధి పొందనున్నారు.

6,701 విద్యార్థులకు దుస్తులు

సర్కిల్‌–6 లో 1–8వ తరగతి వరకు 3,582 మంది, 9–10 తరగతి విద్యార్థులకు సంబంధించి 2,223 మందికి యూనిఫాంలు స్టిచ్చింగ్‌ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాలలు ప్రారంభంలోగా విద్యార్థులకు యూనిఫాంలు అందించేలా ప్రణాళికలు రూపొందించినట్లు మలక్‌పేట సర్కిల్‌–6 డీపీఓ యుగంధర్‌రెడ్డి తెలిపారు.


మహిళా సమాఖ్య ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న డీపీఓ యుగంధర్‌రెడ్డి

తప్పిన ప్రమాదం..!

చాదర్‌ఘాట్‌ ప్రధాన రోడ్డుపై తెగిపడిన విద్యుత్‌ హైటెన్షన్‌ వైరు



చాదర్‌ఘాట్‌: చాదర్‌ఘాట్‌ చిన్న బ్రిడ్జి రోడ్డుపై నుంచి వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడికి త్రుటిలో ప్రమాదం తప్పింది. సదరు వ్యక్తికి అతి సమీపంలో విద్యుత్‌ హైటెన్షన్‌ వైర్‌ తెగిపడగా అప్రమత్తమై వెంటనే తన వాహనాన్ని ఆపి దూరంగా వెళ్లిపోయాడు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌ జాం అయ్యింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్‌ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్‌ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో కరెంట్‌ సరఫరా నిలిపేసి వైర్‌ను తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.